క్లుప్తంగా

జగన్‌తోనే సంక్షేమం



వై ఏపీ నీడ్స్ జగన్ బుక్‌లెట్స్ ప్రజలకు అందజేస్తున్న నాయకులు

సింథియా: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ సచివాలయం పరిధిలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తున్నారు. ఐదేళ్లలోనే రాష్ట్రాన్ని ఇంత అభివృద్ధి చేస్తే మరోసారి సీఎం అయితే ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందో ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేసే విధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, వర్డు వాలంటీర్లు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లావణ్య

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు ఎదురవానిపాలెంలో నిర్మిస్తున్న సామాజిక భవనం పనులను సోమవారం వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య పరిశీలించారు. పనులు వేగవంతం చేసి సకాలంలో అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అంతక ముందు వార్డు పర్యటనలో భాగంగా ఎదురవానిపాలెంలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు నాయకులు కృష్ణ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

మల్కాపురం: జనతాకాలనీ ప్రాంతంలో సోమవారం సాయంత్రం 6 ఏళ్ల బాలుడు ఏడుస్తూ తిరుగుతున్నాడు. బాలుడి చూసిన వారు ఏ ఊరు,మీ ఇల్లు ఎక్కడ అని ప్రశ్నిస్తే సరిగ్గా సమాధానం చెప్పకపోవడంతో మల్కాపురం పోలీసులకు అప్పగించారు. అయితే ఓ ఫంక్షన్‌లో పాల్గొనడానికి వచ్చి గాజువాకలో షాపింగ్ చేస్తున్న సమయంలో బాలుడు తప్పిపోయినట్టు తెలిసింది. ఆ బాలుడి ఫొటోను ప్రచారం చేయడంతో సమాచారం బాలుడు తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. దీంతో వారు సోమవార సాయంత్రం మల్కాపురం పోలీసుల వద్దకు వచ్చి తమ బాబే అని చెప్పడంతో ఆధారాలు పరిశీలించిన అనంతరం వారికి సీఐ జి.డి.బాబు అప్పగించారు.

సన్నిధి గొల్లకు ఘన సత్కారం



సన్నిధి గొల్ల కిశోర్‌యాదవ్ దంపతులను సత్కరిస్తున్న యాదవ సంఘం పెద్దలు

మల్కాపురం: తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధి గొల్ల కిశోర్‌యాదవ్‌ను యాదవ సంఘాల ప్రతినిధులు సోమవారం ఘనంగా సత్కరించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన ఆయన్ను 61వ వార్డు వెంకన్నపాలెంలోని కృష్ణాలయంలో మురళీకృష్ణ యాదవ సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఆలయ ముఖ ద్వారం వద్ద ఘన స్వాగతం పలికారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మిక భావన అలవచ్చుకుంటే ప్రశాంతత లభిస్తుందని చెప్పారు.

ఇది కదా అభివృద్ధి

అంగన్‌వాడీ... నూతన ఒరవడి



నిధులు మంజూరైన బుచ్చిరాజుపాలెం అంగన్ వాడీ కేంద్రం



ప్రీ స్కూల్ పిల్లలకు ఆటపాటలు నేర్పుతున్న టీచర్



లక్ష్మీనగర్ కేంద్రంలో చిన్నారులకు ఆటలాడిస్తున్న ఆయా



బుచ్చిరాజుపాలెం కేంద్రంలో పౌష్టికాహారం తింటున్న చిన్నారులు



- నాడు–నేడులో నిధులు మంజూరు
- మౌలిక వసతుల పెంపుపై ప్రత్యేక ఫోకస్
- ప్రీ స్కూళ్లలో చిన్నారులకు ఆట వస్తువులు
- మాతా–శిశు సంరక్షణే లక్ష్యంగా సేవలు
- అంగన్‌వాడీల ద్వారా బలవర్థకమైన ఆహారం
- గర్భిణులు, బాలింతలకు ఇంటికే రేషన్

మాతా–శిశు సంరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. జాతీయ విద్యా విధానం అమలుతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రీప్రైమరీ స్కూళ్లుగా రూపాంతరం చెందాయి. చిన్నారుల ఇంగ్లిష్ మీడియం చదువులకు ఇక్కడే పటిష్టమైన పునాదులు పడుతున్నాయి. అంగన్ వాడీ కేంద్రాల్లోనే ఎల్‌కేజీ, యూకేజీ చదువులు సాగేలా అడుగులు ముందుకుపడుతున్నాయి.



సంపూర్ణ పోషణ కిట్‌లోని పాలప్యాకెట్

విశాఖ విద్య: స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. మౌలిక వసతుల పెంపు అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూరు చేసింది.

కేంద్రాల్లో బలవర్థకమైన ఆహారం

ప్రీ స్కూళ్ల నిర్వహణలో భాగంగా కేంద్రాలకు వచ్చే 3 నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులకు రుచికరమైన పౌష్టికాహారం వండిపెడుతున్నారు. అంతే కాకుండా గర్భిణి, బాలింతల్లో పోషకాహార లోపం, రక్తహీనత నివారించాలనే లక్ష్యంతో 'వైఎస్సార్ సంపూర్ణ పోషణ' పథకం ద్వారా వివిధ రకాల ఆహార వస్తువులను ఇంటికే పంపిణీ చేస్తున్నారు. నెలలో రెండు సార్లు సరకులు అందజేస్తున్నారు.

ఫేజ్ వన్‌లో..

ఫేజ్ వన్‌లో భాగంగా మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, అరకేజీ మంచి నూనె, రెండున్నర లీటర్ల పాలు, 13 గుడ్లు, 2 కేజీల రాగిపిండి, కేజీ అటుకులు, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల వేరుశనగ చిక్కీ, 250 గ్రాముల ఎండు కర్జూరం అందిస్తున్నారు. అదే విధంగా రెండో ఫేజ్‌లో రెండున్నర లీటర్ల పాలు, 12 గుడ్లు పంపిణీ చేస్తున్నారు.

సకల సౌకర్యాలు కల్పించేలా..

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎక్కువగా కమ్యూనిటీ హాల్స్(రెంట్ ఫ్రీ), మరికొన్ని అద్దెభవనాల్లో నిర్వహిస్తున్నారు. కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు కల్పించడంలో గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. రెంట్ ఫ్రీ భవనాలు కావడంతో వీటి నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టారు. సొంతభవనాలు ఉన్న కేంద్రాలతో పాటు, రెంట్ ఫ్రీ భవనాల్లో సైతం సకల సౌకర్యాలు కల్పించేలా నాడు–నేడు ద్వారా నిధులు కేటాయించారు. అవసరమైన చోట్ల మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యం, విద్యుదీకరణ, రంగుల వేయటం వంటి పనులకు నిధులు మంజూరు చేశారు.

మెనూ ఇలా..

సోమవారం	100 ఎంఎల్ పాలు, ఉడికించిన గుడ్డు, పప్పు, సొరకాయ లేదా దోసకాయ
మంగళవారం	పాలు, ఉడికించిన గుడ్డు, పప్పు టమాట,పులిహోర
బుధవారం	పాలు,ఉడికించిన గుడ్డుతో పాటు పప్పు ఆకుకూర
గురువారం	కాయగూరలతో సాంబార్, ఆకుకూర, పాలు, గుడ్డు
శుక్రవారం	పప్పు ఆనపకాయ, మునగాకు లేదా పాలకూర, పాలు, ఉడికించిన గుడ్డు
శనివారం	వెజిటబుల్ రైస్,ఆకుకూరతో కూర, కాయగూరలతో సాంబార్,పాలు,గుడ్డు

నియోజకవర్గంలో మొత్తం కేంద్రాలు : 64

నిధులు మంజూరైన కేంద్రాలు : 27

మొత్తం నిధులు : రూ.20.01 లక్షలు

కేంద్రాల వారీగా మంజూరైన నిధులు

కేంద్రం		నిధులు
నక్కోడిపాలెం	:	రూ.31,050
కాకరలోవ-2	:	రూ.1,21,050
కాకరలోవ-3	:	రూ.1,46,050
ములగాడ	:	రూ.31,050
శ్రీహరిపురం	:	రూ.1,27,052
గణపతినగర్	:	రూ.1,28,364
ములగాడ విలేజ్	:	రూ.31,050
హిమాచల్ నగర్	:	రూ.31,050
ఇందిరా కాలనీ -1	:	రూ.1,51,179
ఇందిరా కాలనీ -2	:	రూ.79,050
బర్మా కాలనీ	:	రూ.1,28,865
అంబేద్కర్ కాలనీ	:	రూ.79,050
అచ్చనాయుడు లోవ	:	రూ.1,60,678
క్రాంతి నగర్	:	రూ.30,050
త్రినాథ పురం	:	రూ.79,050
త్రినాథ పురం	:	రూ. 1,56,050
బుచ్చిరాజుపాలెం	:	రూ.48,000
అంబేద్కర్ నగర్	:	రూ. 31,050
తుమడిపాలెం	:	రూ.31, 050
వెంకటాపురం	:	రూ.79, 050
కొత్తపాలెం	:	రూ.1,46,050
ఆదర్శనగర్	:	రూ.1,25,678
యల్లపువాని పాలెం	:	రూ.31,060
కంపరపాలెం	:	రూ.31,050
నందమూరి నగర్	:	రూ.1,58,364
ఆర్‌పీ. పేట	:	రూ.1,53,493
వెంకటాపురం బీసీ	:	రూ.31, 050

మా లాంటి వారికి భరోసా



అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ఇస్తున్న ఆహార పదార్థాలు మాలాంటోళ్లకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఇంటికి సరకులు ఇవ్వడం వల్ల మాకు నచ్చినట్లుగా వండుకొని తింటున్నాం. మా ఆయన ఆటో నడుపడం ద్వారా వచ్చే ఆదాయంతోనే కుటుంబ అవసరాలు తీరేవి. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ఇచ్చే సరకుల వల్ల కొంత ఆర్థిక భారం తగ్గింది.

– కె. కనకరత్నం, గౌరీ నగర్

నిధులు మంజూరు హర్షణీయం



కేంద్రంలో నమోదైన గర్భిణులు, బాలింతలందరికీ సకాలంలో సరకులు పంపిణీ చేస్తున్నాం. ప్రీ స్కూల్ పిల్లలకు ఆటపాటలతో విద్యాబోధన అందిస్తున్నాం. మా కేంద్రానికి సౌకర్యాల కల్పించేందుకు నిధులు మంజూరయ్యాయని అధికారులు చెప్పారు. చాలా సంతోషంగా ఉంది. దీనిపై మాకు ట్రైనింగ్ కూడా ఇచ్చారు.

– పద్మావతి, అంగన్‌వాడీ టీచర్, బుచ్చిరాజుపాలెం

ప్రీస్కూళ్ల వల్ల ఎంతో మేలు



అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీస్కూల్ వల్ల చాలా ఉపయోగం ఉంది. పిల్లలకు అన్నీ నేర్పుతున్నారు. అందుకే ఇక్కడికే పంపిస్తున్నాం. గతంలో కంటే ఎక్కువగా పౌష్టికాహారంతో కూడిన సరకులు ఇస్తున్నారు. పిల్లలకు కాన్వెంట్ తరహాలో చదువు కూడా చెబుతున్నారు. కేంద్రంలో అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పిల్లల సంఖ్య పెరుగుతోంది. వల్ల అందరూ ఇక్కడికి వస్తారు.

– వి.మౌనిక, అంబేద్కర్ నగర్

సకాలంలో పౌష్టికాహారం



అంగన్ వాడీ కేంద్రంలో పౌష్టికాహారం సకాలంలో ఇస్తున్నారు. టీచర్ కబురు పెట్టి మరీ సరకులు ఇస్తుండడంతో వాటిని ఇంటికి తీసుకెళ్తున్నాం. ఇవి మాలాంటోళ్లకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గతంలో కంటే ఇప్పుడు సరకులు కూడా నాణ్యమైనవి ఇస్తున్నారు. దీంతో ఇష్టంగా తింటున్నాం. ఆరోగ్యం కూడా బావుటుంది.

– పి. దేవి, 52వ వార్డు

ఔషధ మొక్కలు నాటాలి

డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్



మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

విశాఖ విద్య: ఇంటి ప్రాంగణాల్లో ప్రతీ ఒక్కరూ ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటాలని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఎకో వైజాగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జీవీఎంసీ 52వ వార్డు కరాస పార్కులో 20 రకాల ఔషధ గుణాలు కలిగిన దేవాత వృక్షాల మొక్కలు నాటారు. గ్రీన్ క్లెమైట్ టీం నేతృత్వంలో కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ చెట్లు మనకు ప్రాణవాయువు అని, వాటిని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కాలుష్య నివారణకు మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కారమన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో కూడా ఎకో వైజాగ్ పేరుతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రీన్ క్లెమైట్ టీం నిర్వాహకులు జేవీ రత్నం, వలంటీర్లు రాజేశ్వరి, రవితేజ, సెంట్రల్ యూనివర్సిటీ బోటనీ విద్యార్థులు జోష్ణవి తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దళిత సేన నేతలు

కంచరపాలెం: ప్రజలకు స్వేచ్ఛ వాయువులు అందించిన ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యాంగం పవిత్ర గ్రంథమని దళిత సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావులు అభివర్ణించారు. రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఊర్వశి జంక్షన్‌లోని దళిత సేన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, చట్టాలు, సమానత్వాన్ని అందించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నక్కెళ్ల నాగమణి, నగర అధ్యక్షుడు పుచ్చ కామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తాటిపూడి సీతారామ్, చింతల మల్లికార్జునరావు, లంకా రామారావు, పట్నాల ఝాన్సీ, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా, రాంజీ అభ్యుదయ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత విశాఖకు సహకరించండి



క్యాంప్ ఆఫీస్ నుంచి బస్సులో కార్యాలయానికి చేరుకున్న మేయర్ హరివెంకటకుమారి

డాబాగార్డెన్స్: విశాఖలో కాలుష్యం నియంత్రణకు సహకరించాలని మేయర్ గొలగాని హరివెంకట కుమారి ప్రజలకు పిలుపునిచ్చారు. నగర కాలుష్య నియంత్రణలో భాగంగా సోమవారం మేయర్ తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా ఆటోలో ప్రయాణించి జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం తన చాంబర్‌లో నిర్వహించిన డయల్ యువర్ మేయర్, ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం(గ్రీవెన్స్) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో శబ్ధ, వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు తమ వంతు బాధ్యతగా ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతోపాటు అధికారులు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు 9 వినతులు

పెందుర్తి: జీవీఎంసీ జోన్–8 వేపగుంటలోనికార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో పలు సమస్యలపై మొత్తం 9 వినతులు వచ్చాయి. అక్రమ నిర్మాణాలు, ఇతర సమస్యలపై జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యానాయుడుకు ఫిర్యాదు చేశారు. పలు చోట్ల కాలువల నిర్మాణం చేపట్టాలని ఆయా ప్రాంతాల వాసులు విన్నవించారు.

ఘనంగా పార్వతీ పరమేశ్వరుల మహోత్సవం



పార్వతీ పరమేశ్వర్లను దర్శించుకున్న భక్తులు



మండప ప్రాంగణంలో వేసిన శివలింగం



చంద్రమౌళి పార్వతీ ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు

విశాఖ విద్య: జీవీఎంసీ 52వ వార్డు గౌరీ నగర్‌లో పార్వతీ పరమేశ్వరుల మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన వేదికపైకి ఊరేగింపుగా ఉత్సవమూర్తులను తీసుకొచ్చారు. మంగళవాయిద్యాలు, అర్చకుల మంత్రోచ్ఛరణల నడుమ పార్వతీ పరమేశ్వర్ల ఉత్సవ మూర్తులను మండపంపైకి తీసుకొచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్తీక పౌర్ణమి కావడంతో భక్తులు మండపం ప్రాంగణంలో రంగులతో శివలింగాకారం వేసి,కార్తీక దీపాలు వెలిగించారు. కార్తీక దీపాల వెలుగులో మండప ప్రాంగణంలో ఆధ్యాత్మకత సంతరించు కుంది. సాయంత్రం నిర్వహించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. పార్వతీ పరమేశ్వర్లను దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శంభో శంకర

కంచరపాలెం: కార్తీక మాసం రెండో సోమవారం పుస్కరించుకుని కంచరపాలెం పరిధిలోని శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. రామ్మూర్తిపంతులపేట రామ లింగేశ్వరాలయంలోని శివునికి వేకువ జాము నుంచే భక్తులు అభిషేకాలు చేశారు. కె.కాలనీ సాంబమూర్తినగర్‌లో చంద్రమౌళీ పార్వతీ ఆలయంలో అర్చకులు పి.రాజేష్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. గవర కంచరపాలెం గౌరీ శంకరాలయం, ఐటీఐ కూడలి తుమ్మడపాలెం ఆత్మలింగేశ్వర ఆలయంలో తెల్లవారు జామున 4 గంటల నుంచి భక్తుల రద్దీ నెలకొంది. సాయంత్రం గంట స్తంభాల వద్ద దీపారాధన చేశారు.

మార్మోగిన హరనామ స్మరణ

మల్కాపురం: కార్తీకమాసం రెండో సోమవారం, కార్తీక పౌర్ణమి కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జాము నుంచి ఆలయాల వద్ద భక్తులు బారులు తీ మహాశివుడుని దర్శించుకుని పునీతులయ్యారు. స్థానిక ఐవోసీ చింతామణి దుర్గాగణపతి ఆలయంలో కొలువుదీరిన భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామికి, న్యూకాలనీ శివాలయం,శ్రీహరిపురం,మల్కాపురం ,ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో శివలింగాలకు పంచామృతాలతో అభిషేకాలు, విభూదితో అభిషేకాలు చేశారు.

వేడుకగా సత్యసాయి వ్రతం



బాబాను దర్శించుకున్న భక్తులు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు ఏపీఎస్ఈబీ కాలనీలోని శ్రీ షిర్డీ సాయి ధ్యానమందిరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం సత్యసాయి వ్రతం వేడుకగా జరిగింది. బాబాకు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి విశేషమైన రోజు కావడంతో సత్యసాయి వ్రతం జరిపించారు. భక్తుల గోత్రనామాలతో అర్చకులు పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు విళ్లా సత్యనారాయణ రావు, కోశాధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. సాయంత్రం బాబాకు కోలాహలంగా పంచహారతులు ఇచ్చారు.

విమర్శలకు తావులేకుండా ఓటర్ల సర్వే

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్ర రోల్ అబ్జర్వర్ జె.శ్యామలరావు 68వ వార్డు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బీఎల్‌వోలతో సోమవారం సమావేశమయ్యారు. అక్కిరెడ్డిపాలెం సచివాలయాలకు చెందిన బీఎల్‌వోల నుంచి అనేక అంశాలపై వివరాలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు ప్రక్రియ, ఇంటింట సర్వే, ఏరియా సరిహద్దుల్లో ఓటర్ల వివరాలు, నమోదు ప్రక్రియలో రిజిస్ట్రేషన్ విధానం వంటి అంశాలను పరిశీలించారు. ఓటర్ల సర్వేను ఎక్కడా విమర్శలకు తావులేకుండా నిర్వహించాలని బీఎల్‌వోలకు ఆయన సూచించారు. అనంతరం స్కూల్‌లో బూత్‌లను పరిశీలించారు. తరగతి గదుల్లో ఓటింగ్ సరిగే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డీవో హుస్సేన్ సాహేబ్, ప్రత్యేక అధికారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గిరి ప్రదక్షిణ

ఉక్కునగరం: స్థానిక సెక్టార్–1 వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం 6 గంటలకు ప్రారంభమైన గిరి ప్రదక్షిణ ఆద్యంతం గోవింద నామస్మరణతో మార్మోగింది.కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.